GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook

సంపుటి : 7 | సంచిక : 214 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 26-01-2025 | పేజీలు : 3

# అనర్హులకు లబ్ధి చేకూరిస్తే చర్యలు



## మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

## నేడు 4 పథకాలు ప్రారంభం

**టి మీడియా,జనవరి 25, హైదరాబాద్ బ్యూరో:**

ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు ప్రారంభిస్తామని అన్నారు. హైదరాబాద్ మినహా అన్ని మండలాల్లో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్‌లో ఈ నాలుగు పథకాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.ఒక్కో పథకానికి ఒక్కొక్కరు చొప్పున నలుగురు అధికారులను నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఫిబ్రవరి మొదటి వారం నుంచి మార్చి 31లోగా అమలు జరిగేలా చూడాలని ఆదేశించారు. గ్రామాల్లోని లబ్ధిదారులకు పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నిజమైన లబ్ధిదారులకు ఒక్కరికి కూడా అన్యాయం జరగవద్దని సూచించారు. అనర్హులకు లబ్ధి చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. సమీక్ష అనంతరం మంత్రులు మీడియాకు వివరాలు వెల్లడించారు.గ్రామసభలు నిర్వహించి అర్హత కలిగిన వారు ఎంపిక : జనవరి 26న లాంఛనంగా పథకాలు ప్రారంభిస్తామని చెప్పామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. గ్రామసభలు నిర్వహించి అర్హత కలిగిన లబ్ధిదారుల వద్ద దరఖాస్తులు స్వీకరించామన్నారు. రేపు రాష్ట్రంలో 4 కొత్త పథకాలు ప్రారంభిస్తామని మరోసారి స్పష్టం చేశారు. రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పథకాలు ప్రారంభిస్తామన్నారు.

### అర్హులందరికీ పథకాలు

అర్హులైన లబ్ధిదారులందరికీ పథకాలు ఇస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. వ్యవసాయయోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందిస్తామన్నారు. రేషన్ కార్డుల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మనిషికి ఆరు కిలోల సన్న బియ్యం అందిస్తామని పేర్కొన్నారు. రేపు మండలానికి ఒక గ్రామంలో సంక్షేమ పథకాలు ప్రారంభిస్తామని వివరించారు.

### అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు

మండలానికి ఒక గ్రామంలో సంక్షేమ పథకాలు ప్రారంభిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందజేస్తామని చెప్పారు. ఎంపిక చేసిన గ్రామాల్లో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలు ప్రారంభిస్తామన్నారు. ఇచ్చిన రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు.

**పేదల ప్రభుత్వం :** ఇది ప్రజల ప్రభుత్వం, పేదల ప్రభుత్వమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ 4 పథకాలు ఇస్తున్నామన్నారు. ప్రతి కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో చేస్తామని మంత్రి చెప్పారు.

# దావోస్ ఒప్పందాలపై దుష్ప్రచారం

## ప్రపంచపటంలో మళ్లీ ఏపీ

## • ముఖ్యమంత్రి చంద్రబాబు

**టి మీడియా,జనవరి 25,అమరావతి:**

దావోస్‌కు వెళ్లి వచ్చాక అక్కడి అంశాలను ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దావోస్ పర్యటన ముగించుకుని వచ్చిన నేపథ్యంలో సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. 1995 నుంచి దావోస్?కు వెళ్లడం ప్రారంభించానని, మొదట్లో ఏ హైదరాబాద్ అని అడిగారన్నారు. సీఎంలుగా తన తరువాత కర్ణాటక నుంచి ఎస్?ఎం కృష్ణ వచ్చారని గుర్తు చేశారు. బిల్ గేట్స్ కూడా ఏపీ కోసం ప్రమోట్ చేస్తున్నారా అని అడిగారని వెల్లడించారు. ధ్వంసం అయిన ఏపీ బ్రాండ్?ను మళ్లీ ప్రమోట్ చేస్తున్నా అని చెప్పానని పేర్కొన్నారు. దావోస్?లో మొత్తం 27 సమావేశాల్లో పాల్గొన్నానని తెలిపారు. కంట్రీ స్ట్రాటజిక్ డయలాగ్ అనే అంశంపై మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నామని వివరించారు.అప్పుడు ఐటీ, ఇప్పుడు ఏఐ: హ్యూమన్ మిషన్ కొలాబరేషన్ అన్ లాకింగ్ న్యూ ఆపర్చునిటీస్, గ్రీన్ ఎనర్జీ – గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫాక్చరింగ్ అనే అంశంపై సదస్సులో పాల్గొన్నానని తెలిపారు. ఏపీని పెట్రో కెమికల్ హబ్, బ్లూ ఓషన్ ఎకానమీ అనే అంశాల గురించి విస్తృతంగా చర్చ చేశామని తెలిపారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన, ప్రకృతి వ్యవసాయంపై చర్చ చేశామన్నారు. లోకేశ్ 35 సమావేశాలు, 5 రౌండ్ టేబుల్ సమావేశాలకు హాజరు అయ్యారని తెలిపారు. మొత్తం మీద ఏపీని మళ్లీ ప్రపంచ పటంపైన పెట్టడం తమ లక్ష్యమని స్పష్టం చేశారు. 1995లో ఐటీ రంగం, ఇప్పుడు 2025లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కీలక రంగాలుగా మారాయని వెల్లడించారు. గతంలో నైపుణ్యం కోసం ఐటీతో పాటు ఇంగ్లీష్ కూడా నేర్పించామని గుర్తు చేశారు.



**ఉద్యోగాలు ఇచ్చే స్థాయిలో ఉండాలి**

మన వాళ్లు ఉద్యోగాలు పొందటం కాదని, ఉద్యోగాలు ఇచ్చే స్థాయిలో ఉండాలని ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఇప్పుడు మన వాళ్లు 25 శాతం మేర యూరప్?లో ఉన్నారని అన్నారు. అమెరికాలో తెలుగు 12వ స్థానంలో ఉందని, ఈ మార్పు కేవలం 25 ఏళ్లలో సాధ్యం అయ్యిందని పేర్కొన్నారు. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా 100 దేశాల్లో తెలుగువాళ్లు ఉన్నారన్న సీఎం, అప్పుడు చేసిన విజన్ కారణం గానే ఇది సాధ్యమైందని తెలిపారు. భారత పరిశ్రమల సమాఖ్యతో కలిసి గ్లోబల్ లీడర్?షిప్ సెంటర్?లను ఏర్పాటు చేస్తున్నామన్న చంద్రబాబు, పరిశ్రమల సహకారం కూడా తీసుకుంటామని వ్యాఖ్యానించారు. 2047 నాటికి అత్యంత ప్రభావితమైన వ్యక్తులుగా తెలుగు వారు ఉంటారని తెలిపారు.ఒప్పందాలపై దుష్ప్రచారం చేస్తున్నారు: అమరావతితో పాటు ఇతర ప్రాంతాలు దేశాల్లో కూడా గ్లోబల్ లీడర్?షిప్ సెంటర్?లు ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు. వచ్చే కాలానికి ప్రపంచానికి అన్ని సేవలు ఇవ్వగలిగే స్థాయికి ఏపీ వస్తుందని ఊహిస్తున్నానని అన్నారు. దావోస్ వెళ్లి ఎన్ని డబ్బులు తెచ్చారు, ఎన్ని

మిగతా 3లో..

# ప్రతి మాట గుర్తుంది అస్సలు వదిలిపెట్టం

## విజయసాయిరెడ్డిపై టీడీపీ నేతలు ఫైర్

**టి మీడియా,జనవరి 25,విజయవాడ:**

సొంత చిన్నాయనను చంపి జైలుకెళ్లిన చరిత్ర విజయసాయి రెడ్డి కుటుంబానిదని ఎమ్మెల్యేసోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. రాజీనామా పేరుతో రాత్రి నుంచి విజయసాయిరెడ్డి వేస్తున్న ఎత్తులు, పైఎత్తులు, నక్కజిత్తులు చూస్తున్నామన్నారు. కాంగ్రెస్, వైఎస్సార్సీపీలకు వ్యతిరేకంగా పోరాడే తనపై కక్షకట్టి కాకాణి గోవర్ధన్ రెడ్డితో కలిసి కుట్రలు చేసిన దుర్మార్గుడు విజయసాయిరెడ్డి అని సోమిరెడ్డి దుయ్యబట్టారు. తండ్రులు ఇచ్చిన ఆస్తులను రాజకీయాల కోసం అమ్ముకున్న కుటుంబం తమదని సోమిరెడ్డి గుర్తు చేశారు. విజయసాయి రెడ్డితో పాటు ఆయన వియ్యంకుడి కుటుంబం చేసిన పాపాలను ఎన్ని జన్మలెత్తినా దేవుడు క్షమించరని, ఫలితం అనుభవించి తీరాల్సిందేనని సోమిరెడ్డి అన్నారు.

### వైఎస్సార్సీపీ మునిగిపోయిన నావ

ఎంపీ పదవికి విజయసాయిరెడ్డి రాజీనామా చేసినా చట్టం నుంచి తప్పించుకోలేరని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. విజయసాయితో విశాఖలో పడిన ఇబ్బందులు, జరిగిన విధ్వంసం, దాడులను ప్రజలు మరిచిపోలేదని చెప్పారు. వైఎస్సార్సీపీ మునిగిపోయిన నావ అని ఎప్పుడో చెప్పామని కానీ అది ఇప్పుడు నిజమవుతోందని అన్నారు. జగన్ నైజమే దీనికి కారణమని చెప్పుకొచ్చారు. ఇంకా కొంతమంది ఆ పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.



### హింస తట్టుకోలేకే రాజీనామా

వైఎస్సార్సీపీ నేత విజయసాయిరెడ్డి రాజీనామాపై తెలుగుదేశం నేత డొక్కా మాణిక్యవరప్రసాద్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జగన్‌కు భయపడే ఆర్థిక నేరాల్లో ఆరితేరిన విజయసాయిరెడ్డి ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేశారని డొక్కా విమర్శించారు. జగన్ వద్ద సజ్జల వర్గం బలంగా ఉందని ఆయన కనుసన్నల్లోనే పార్టీ వ్యవహారాలు నడుస్తున్నాయన్నారు. వారి హింస తట్టుకోలేక విజయసాయిరెడ్డి రాజీనామా చేశారని ఎద్దేవా చేశారు.

### ప్రతీ మాటా గుర్తుంది

జగన్, విజయసాయిరెడ్డి తమపై ఉన్న కేసులను పక్కదారి పట్టించటానికి కలిసి డ్రామాలాడుతున్నారని టీడీపీ నేత బుద్ధా వెంకన్న విమర్శించారు. చంద్రబాబుతో వ్యక్తిగత విభేదాలు లేవని ఆయన అంటే నమ్మేంత పిచ్చోళ్లు ప్రజలు కాదన్నారు. విజయసాయిరెడ్డి చంద్రబాబుని అన్న ప్రతీ మాటా తమకు ఇంకా గుర్తు ఉందని చేసినవి అన్నీ చేసి ఈరోజు రాజీనామా చేసి వెళ్లిపోతా అంటే కుదరదన్నారు. భూ కబ్జాలు, దోపిడీలు ఉత్తరాంధ్రలో అరాచకాలు ఇలా ప్రతి దానికీ లెక్క తేలాలన్నారు. విజయసాయిరెడ్డి దేశం విడిచి వెళ్లడానికి సీబీఐ అనుమతి ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. విజయసాయిరెడ్డి ఎన్ని నాటకాలు ఆడినా, ఎవరు క్షమించినా తాను మాత్రం ఆయనను వదిలిపెట్టే ప్రసక్తే లేదని బుద్ధా వెంకన్న స్పష్టం చేశారు.

# భారత్, ఇండోనేసియా పరస్పర సహకారం

## ప్రధానమంత్రి నరేంద్రమోదీ



**టి మీడియా,జనవరి 25,ఢిల్లీ :**

రక్షణ రంగంలో పరస్పర సహకారాన్ని మరింత పెంచుకోవాలని భారత్, ఇండోనేసియా నిర్ణయించుకున్నాయని భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. రక్షణ రంగ ఉత్పత్తుల తయారీ, పంపిణీ విభాగాల్లో ఇరుదేశాలు కలిసికట్టుగా ముందుకు సాగుతాయని ఆయన వెల్లడించారు. ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోతో భేటీ అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు.భారతదేశ తొలి గణతంత్ర దినోత్సవానికి ఇండోనేషియానే ముఖ్య అతిథి. ఈసారి 75వ గణతంత్ర దినోత్సవానికి కూడా ఆ దేశమే ముఖ్య అతిథిగా హాజరవుతుండటం గర్వకారణం. ఇది ఒక చారిత్రక ఘట్టం. అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోను నేను భారత్‌లోకి స్వాగతం పలుకుతున్నా" అని ఆయన పేర్కొన్నారు. పరస్పర సహకార భావనపై తామిద్దరం సమావేశంలో చర్చించినట్లు మోదీ తెలిపారు.ఆసియాన్ కూటమిలో భారత్‌కు కీలకమైన మిత్రదేశం ఇండోనేసియా. ఇండో పసిఫిక్ ప్రాంతంలోనూ ఇండోనేషియాకు భారత్ చాలా ప్రాధాన్యతను ఇస్తుంది. ఆ సముద్ర జలాల్లో అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా అన్నిదేశాల నౌకల రాకపోకలు జరగాలనేది ఇరుదేశాల అభిమతం" అని భారత ప్రధాని చెప్పారు. చైనాను ఉద్దేశించి పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ కూటమిలోకి ఇండోనేసియా చేరికకు భారత్ మద్దతు తప్పకుండా ఉంటుందన్నారు.ప్రంబానన్ హిందూ ఆలయ పరిరక్షణకు సాయం చేస్తాం. సముద్ర జలాల్లో భద్రత, సైబర్ సెక్యూరిటీ, ఉగ్రవాదాన్ని నిరోధించడం, తీవ్రవాద సంస్థలను నిర్వీర్యం చేయడం, నేర దర్యాప్తు, రెస్క్యూ విభాగాల్లో నైపుణ్యాల పెంపు వంటి అంశాలపై భారత్, ఇండోనేషియా పరస్పర సహకారాన్ని అందించుకోనున్నాయి. వీటికి సంబంధించిన ఒప్పందాలపై ఈరోజు సంతకాలు జరిగాయి" అని భారత ప్రధాని ప్రకటించారు. రెండు దేశాలకు చెందిన విపత్తు నిర్వహణ విభాగాలు కలిసి అభ్యసన విన్యాసాలు చేస్తాయన్నారు.గత కొన్నేళ్లలో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక ఒప్పందం గణనీయంగా పెరిగింది. గతేడాది అది 30 బిలియన్ డాలర్లను దాటింది" అని ఆయన చెప్పారు. "ఫిన్ టెక్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి విభాగాల్లో భారత్, ఇండోనేషియా సహకరించుకుంటాయి. వైద్యం, ఆహార భద్రతా రంగాలకు సంబంధించిన ఆధునిక సాంకేతికతను ఇండోనేషియాకు భారత్ అందిస్తోంది" అని మోదీ తెలిపారు.ఇండోనేషియాలోని బోరోబుదుర్‌లో బౌద్ధ దేవాలయం ఉంది. అక్కడున్న ప్రంబానన్ హిందూ ఆలయం పరిరక్షణకు కూడా భారత్ సహాయాన్ని అందిస్తుంది" అని ప్రధాని వెల్లడించారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఆదివారం రోజు ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరిగే రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రబోవో సుబియాంటో హాజరవుతారు.

# మున్సిపల్ పాలక వర్గ పదవీ కాలంముగింపు

2లో..

# మాజీ ముఖ్యమంత్రి ఇంట విషాదం

## కేసీఆర్ సోదరి సకలమ్మ మృతి



**టి మీడియా,జనవరి 25, మేడ్చల్:**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్?ఎస్ అధినేత కేసీఆర్ సోదరి సకలమ్మ అనారోగ్య కారణాల రీత్యా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో అత్యవసర చికిత్స విభాగంలో చేరిన సకలమ్మ శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో తుది శ్వాస విడిచారు. గత కొంతకాలంగా వయోభారంతో పాటు అనారోగ్య సమస్యలతో సకలమ్మ వైద్య చికిత్సలు తీసుకుంటున్నారు. ఓల్డ్ ఆల్వాల్ సాయిబాబా నగర్‌లోని టీఎస్ఆర్ గోల్డెన్ లీఫ్ అపార్ట్‌మెంట్‌లో ఆమె నివాసం ఉంటున్నారు. ఆమె మృతదేహాన్ని ఓల్డ్ ఆల్వాల్‌కు తరలించారు.మేడ్చల్ మండలంలోని మునిరాబాద్‌లో తన సోదరి సకలమ్మ నివాసానికి మాజీ సీఎం కేసీఆర్ చేరుకొని నివాళులు అర్పించారు. అలాగే కేటీఆర్, హరీశ్ రావు, కవిత, మల్లారెడ్డి, శంబీపూర్ రాజు నివాళులు అర్పించారు. సకలమ్మ అంత్యక్రియల కార్యక్రమంలో మాజీ సీఎం కేసీఆర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మావోయిస్ట్ టాప్ లీడర్స్‌పై ఫోకస్



- సీక్రెట్ ఆపరేషన్స్ షురూ

**టి మీడియా,జనవరి 25, హైదరాబాద్ బ్యూరో:**
వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో నక్సలిజం ఆనవాళ్లు లేకుండా చేస్తామన్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటన నేపథ్యంలో భద్రతాదళాలు మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లు ఉద్ధృతం చేశాయి. ఒడిశా–ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు జయరాంరెడ్డి అలియాస్ చలపతిని హతమార్చిన తర్వాత ముగ్గురు అగ్రనేతల కోసం జల్లెడ పడుతున్నాయి. మావోయిస్టు అగ్రనేతలైన నంబాల కేశవరావు, మాడ్వి హిడ్మా, గణపతిపై భారీ రివార్డులు ఉన్నాయి. నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్‌పై కోటిన్నర, మాడ్వి హిడ్మాపై రూ.కోటి, గణపతిపై రెండున్నర కోట్ల రూపాయల రివార్డ్ ఉంది.

**హస్య ప్రాంతాల నుంచి ఆపరేషన్లు**
మావోయిస్టు పార్టీ మాజీ అగ్రనేత గణపతి 2018లో మావోయిస్టు పార్టీకి రాజీనామా చేసినప్పటికీ నక్సల్స్ ఉద్యమంపై ఆయన ప్రభావం, ప్రమేయం ఉన్నట్లు భద్రతాదళాలు భావిస్తున్నాయి. మావోయిస్టు పార్టీ ప్రధానకార్యదర్శిగా ఉన్న బసవరాజ్ కోసం జాతీయ దర్యాప్తు సంస్థ– ఎన్ఐఏ పెద్దఎత్తున గాలిస్తోంది. భద్రతాదళాల కన్నుగప్పి తిరుగుతున్న ఆయన రహస్య ప్రాంతాల నుంచి ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు.

**స్థావరాలను గుర్తించటమే లక్ష్యంగా**
కేంద్ర భద్రతాదళాల జాబితాలో అనేకమంది మావోయిస్టు నేతలు ఉన్నప్పటికీ కేశవరావు, హిడ్మా, గణపతిని పట్టుకునేందుకు అధికప్రాధాన్యం ఇస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు. మిగతా మావోయిస్టు అగ్రనేతలు కూడా భద్రతా దళాల నిఘాలో ఉన్నట్లు తెలుస్తోంది. వారి స్థావరాలను గుర్తించటమే లక్ష్యంగా భద్రతాదళాలు వ్యూహాత్మకంగా వ్యవహరించడం సహా మహారాష్ట్ర, ఛత్తీస్‌గడ్, తెలంగాణలోని అటవీ ప్రాంతాల్లో ఫార్వర్డ్ పోస్టులు ఏర్పాటు చేశాయి. మల్లోజుల వేణుగోపాల్, కటకం సుదర్శన్, మిసిర్ బిస్రా అలియాస్ భాస్కర్, ప్రయాగ్ మాంఝీ అలియాస్ వివేక్, అసిం మండల్ అలియాస్ ఆకాశ్, పతిరామ్ మాంఝీ మావోయిస్టు పార్టీలో ఇతర ముఖ్యనేతలుగా ఉన్నట్లు తెలుస్తోంది. వారంతా భద్రతాదళాల మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నారు. మిసిర్ బిస్రా, ప్రయాగ్ మాంఝీ, అసిం మండల్, పతిరామ్ మాంఝీలపై కోటి రూపాయల చొప్పున రివార్డ్ ఉంది. వారిపై ఝూర?ండ్ పోలీసులు నిఘా పెట్టినట్లు సమాచారం.

**విద్యార్థి రాజకీయాల్లో చురుకుగా**
గగన్నగా పిలిచే నంబాల కేశవరావు గతంలో మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ చీఫ్‌గా ఉన్నారు. 2018లో గణపతి రాజీనామా చేసిన తర్వాత కేశవరావు మావోయిస్టు పార్టీ సుప్రీం కమాండర్‌గా వ్యవహరిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా జియన్నపేట్‌కు చెందిన కేశవరావు మాజీ కబడ్డీ క్రీడాకారుడు. వరంగల్ ఎన్ఐటీలో ఇంజినీరింగ్ పూర్తిచేశారు. 1955లో జన్మించిన ఆయన విద్యార్థి దశ నుంచే వామపక్ష విద్యార్థి రాజకీయాల్లో చురుకుగా ఉండేవారు. 1980లో విద్యార్థి సంఘాలు ఏబీవీపీ, ఆర్ఎస్‌యూ మధ్య ఘర్షణల నేపథ్యంలో ఆయన ఒకసారి అరెస్టయ్యారు. మావోయిస్టు అగ్రనేతల్లో ఒకరిగా హిడ్మా గుర్తింపు పొందారు. 1981లో ఛత్తీస్‌గఢ్‌లోని దక్షిణ సుక్మా జిల్లాలో ఆయన జన్మించారు. హిడ్మా అలియాస్ సంతోష్ అని కూడా ఆయన్ని పిలుస్తారు. పదో తరగతి తర్వాత నక్సల్స్ ఉద్యమంలో చేరిన హిడ్మా, కొద్దికాలంలోనే మిలిటరీ ఆపరేషన్లు, గెరిల్లా పోరాటాల్లో ప్రధాన వ్యూహకర్తగా మారారు. మావోయిస్టు పార్టీ అతివాద నేతల్లో ఒకడిగా గుర్తింపు పొందారు. 2013లో దర్భావ్యాలీలో జరిగిన నక్సల్స్ దాడి సహా ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలపై జరిగిన అనేక దాడుల్లో హిడ్మా హస్తమున్నట్లు తెలుస్తోంది. 2010లో దంతేవాడ, 2017లో సుక్మా జిల్లాల్లో భద్రతాదళాలు లక్ష్యంగా జరిగిన నక్సల్స్ దాడుల్లో ఆయన ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. హిడ్మా ప్రస్తుతం పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ ఒకటో బెటాలియన్ కమాండర్‌గా ఉన్నారు. మావోయిస్టు అగ్రనేతల్లో ఒకరైన గణపతి 1949లో కరీంనగర్ జిల్లా సారంగాపూర్‌లో జన్మించారు.

**నక్సల్స్‌తో పరిచయం**
దేశంలో నక్సల్స్ ఉద్యమానికి నాయకత్వం వహించిన నాయకుల్లో ఆయన ఒకరు. సైన్స్ గ్రాడ్యుయేట్ అయిన గణపతి బీఈడీ కూడా పూర్తిచేశారు. నక్సల్స్ ఉద్యమంలో చేరటానికి ముందు ఉపాధ్యాయునిగా పనిచేశారు. ఉన్నత చదువుల కోసం ఉద్యోగానికి రాజీనామా చేసిన గణపతి వరంగల్‌లో విద్యాభ్యాసం చేస్తున్న సమయంలో నక్సల్స్‌తో పరిచయం ఏర్పడింది. వారి సిద్ధాంతాలకు ఆకర్షితుడైన గణపతి తర్వాత ఉద్యమంలో చేరారు. మావోయిస్టు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి అయిన గణపతిని ముప్పాల లక్ష్మణరావు అలియాస్ శ్రీనివాస్ అని కూడా పిలుస్తారు.

**ఆరోగ్య సమస్యలతో నేపాల్‌లో ఆశ్రయం!**
మావోయిస్టు పార్టీ ముగ్గురు అగ్రనేతల కోసం భద్రతాదళాలు గాలింపు తీవ్రతరం చేశాయి. మహారాష్ట్ర–ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్–ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో అణువణువూ జల్లెడ పడుతున్నాయి. నంబాల కేశవరావు ఛత్తీస్‌గఢ్–ఒడిశా సరిహద్దుల నుంచి కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు అనుమానిస్తున్నారు. నంబాలపై ఛార్జ్‌షీటు దాఖలు చేసిన ఎన్ఐఏ పరారీలో ఉన్న నేరస్థుడని ప్రకటించింది. హిడ్మా ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర సరిహద్దుల నుంచి కార్యకలాపాలు సాగిస్తున్నట్లు భావిస్తున్నారు. మావోయిస్టు పార్టీ నుంచి తప్పుకున్న గణపతి ఆరోగ్య సమస్యలతో నేపాల్‌లో ఆశ్రయం పొందుతున్నట్లు భావిస్తున్నారు.

ప్రస్తుతం నక్సల్స్ వ్యతిరేక కార్యకలాపాలపై గతంలో కూంబింగ్ ఆపరేషన్లలో పనిచేసిన మాజీ పోలీసు అధికారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భద్రతాదళాలు భారీ విజయాలు సాధిస్తున్నాయని, ఇదే స్థాయిలో ఆపరేషన్లు కొనసాగితే మావోయిస్టు పార్టీ కనుమరుగయ్యే రోజు ఎంతో దూరం ఉండదని అభిప్రాయపడుతున్నారు. అగ్రనేతలు హతం కావటం మావోయిస్టు ఉద్యమంపై తీవ్ర ప్రభావం చూపుతోందని అంటున్నారు. స్థానికంగా మద్దతు లభించకపోవటం, కొత్త నియామకాలు తగ్గిపోవటం వంటి సమస్యలు మావోయిస్టులకు ప్రతికూలంగా మారినట్లు చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వ మద్దతుతోపాటు భద్రతాదళాలకు సరైన శిక్షణ, మెరుగైన నిఘా

# ఒక్క ప్రహారీ గోడ కూల్చివేత

- 20 కాలనీలకు తొలగిన ఇబ్బంది
- కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు



**టి మీడియా,జనవరి 25, మేడ్చల్ :**
చెరువులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణే కాదు ప్రజలకు నష్టాన్ని చేకూర్చేలా రహదారులను ఆక్రమించినా బుల్డోజర్లతో హైడ్రా విరుచుకుపడుతోంది. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో రహదారులను ఆక్రమించి అక్రమంగా నిర్మించిన 4 కిలోమీటర్ల ప్రహరీగోడను హైడ్రా కూల్చేసింది. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి వద్ద ప్రముఖ విద్యావేత్త నల్ల మల్లారెడ్డికి చెందిన దివ్యానగర్ లేఔట్ చుట్టూ అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడపై హైడ్రాకు ఫిర్యాదులు వచ్చాయి. ఈ ఉదయం అక్కడి చేరుకున్న హైడ్రా సిబ్బంది కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు రహదారికి అడ్డుగా ఉన్న ప్రహరీతో పాటు ఇతర నిర్మాణాలను నేలపట్టం చేశారు. దీంతో లేఔట్ ప్లాట్ల యజమానులు, కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు.

**నల్ల మల్లారెడ్డిపై ఫిర్యాదు**
ఈ కూల్చివేతతో ఏకశిల లేఔట్, వెంకటాద్రి టౌన్‌షిప్, సుప్రభాత్ వెంచర్ – 1, మహేశ్వరి కాలనీ, కాచవాణి సింగారం, ఏకశిల – పీర్జాదిగూడ రోడ్డు, బాలాజీనగర్, సుప్రభాత్ వెంచర్ –4 , వీజీహెచ్ కాలనీ, ప్రతాప్ సింగారం రోడ్డు, సుప్రభాత్ వెంచర్ –2, 3, సాయిప్రియ, మేడిపల్లి, కొర్రేముల, వెంకటాపురం, పర్వతపురం, చెన్నారెడ్డి కాలనీ, హిల్స్ వ్యూ కాలనీ, ముత్తెల్లిగూడకు వెళ్లేందుకు మార్గం సుగమమైంది. ఈ లేఔట్ ప్రహరీ వల్ల చుట్టు పక్కల ప్రజలతో పాటు అందులో ప్లాట్లు కొనుగోలు చేసిన సింగరేణి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఇటీవల హైడ్రా కమిషనర్ రంగనాథ్?కు ఫిర్యాదు చేశారు. పరిశీలించిన రంగనాథ్ జనవరి 8న క్షేత్ర స్థాయిలో పరిస్థితిని సమీక్షించారు. జనవరి 23న హైడ్రా ప్రధాన కార్యాలయంలో నల్ల మల్లారెడ్డితో పాటు బాధిత ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమై నిజానిజాలు తేల్చారు.

రోడ్లకు అడ్డంగా గేట్లు : దివ్యనగర్ లేఔట్ మొత్తం విస్తీర్ణం 200 ఎకరాల వరకూ ఉంటుందని, అందులో 2218 ప్లాట్లు చేయగా వెయ్యి మంది వరకు సింగరేణి ఉద్యోగులు ప్లాట్లను కొనుగోలు చేశారు. మిగతా 30 శాతం ప్లాట్లు నల్ల మల్లారెడ్డివేనని, సర్వే నెంబరు 66లో 6.06 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా నల్ల మల్లారెడ్డి కబ్జాచేశారని స్థానికులు కమిషనర్?కు వివరించారు. లేఔట్లలో 40 అడుగులు, 50 అడుగులు, 25 అడుగుల రహదారులు మూసివేసి అడ్డంగా గేట్లు పెట్టారని, భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసి తమ లేఔట్లలోకి రానివ్వడం లేదని సింగరేణి ఉద్యోగులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు.

**అమ్ముకునే అవకాశం కూడా లేదు**
అంతేకాకుండా అవసరానికి తమ ప్లాట్లు కూడా అమ్ముకోలేని పరిస్థితి ఉందని, ఒకవేళ అమ్మినా నల్ల మల్లారెడ్డి చెప్పిన ధరకే విక్రయించాలని, ఎదురుతిరిగితే దాడులు చేస్తున్నారని, లేఔట్ డెవలప్ మెంట్ ఛార్జీల పేరిట డబ్బులు వసూలు చేశారని హైడ్రా ముందు వాపోయారు. నల్లమల్లారెడ్డిపై ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్థానిక రెవెన్యూ, మున్సిపల్ అధికారులను నిజాలు తేల్చాలని ఆదేశించారు. వారి పరిశీలనలో ప్రహరీ గోడ నిర్మాణానికి అనుమతులు లేవని నిర్ధారించడంతో కూల్చివేయాలని కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు. కూల్చివేత సమయంలో నల్ల మల్లారెడ్డి వర్గానికి, కాలనీ వాసులకు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో పోలీసులు జోక్యం చేసుకొని రెండు వర్గాలను చెదరగొట్టారు.

**అమీన్‌పూర్‌పై హైడ్రా కన్ను**
మరోవైపు నల్ల మల్లారెడ్డి వ్యవహారంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ఎంఆర్ సెక్యూరిటీ పేరుతో ప్లాట్ల చుట్టూ గోడను నిర్మించి రియల్ ఎస్టేట్ మాఫియాను నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ఆయన ప్రభుత్వ భూమిని కబ్జా చేశారనే ఫిర్యాదుపై విచారణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. విచారణ పూర్తైన తర్వాత సంబంధిత అధికారులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రంగనాథ్ తెలిపారు.



## బిసి సమాజ్ అధ్యక్షులుగా రమేష్ యాదవ్

**టీ మీడియా ,జనవరి 24, ఆత్మకూర్ :**
మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఆర్ఎంబి గెస్ట్ హౌస్ లో యం. శ్రీనివాసులు ఉమ్మడి బీసీ సమాజ్ అధ్యక్షుల చేతుల మీదుగా రమేష్ యాదవ్ కి బీసీ సమాజ్ ఆత్మకూరు మండల అధ్యక్షుడుగా నాగన్న ఉపాధ్యక్షులుగా నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగాధర్ఎండి షంషీర్ పాండు రంగా , నాగేశ్వర్ అక్షర స్కూల్ చైర్మన్ మ్యాదరి నాగరాజు. సంగేపాగా వంశీ ఎండి రఫీక్.గడ్డం శ్రీకాంత్ శంకర్ రవికుమార్, పెద్ద మధనవీన్, కృష్ణ కాంత్, చింటూనరేష్, వీరేష,రాజు వెంకటేష్ రమేష్ ఆనంద్ భాను, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

**టీ మీడియా ,జనవరి 24 ,మక్తల్ :**
మక్తల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమము సిర్డ్ స్వచ్ఛంద సంస్థ కొత్తకోట వారు ఏర్పాటు చేయడము జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శనిముఖ చారి, డిడిఎం. జిల్లా నాబార్డు అధికారి పాల్గొనడం జరిగింది . ఎఫ్ పి ఓ సభ్యులందరు పాల్గొని విజయవంతం చేయడము జరిగింది. ఈ కార్యక్రమము లో శ్రీ. చిట్యాల జుబేర్ పాషా ప్రధమ డైరెక్టర్, కురుమయ్య , సిర్డ్ ఎన్జీవో, మహేశ్వరి, రాములు సీఈవో , శేఖర్ రెడ్డి పిఎసిఎస్ వైస్ ప్రసిడెంట్, సభ్యులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, జనవరి 25, వనపర్తి బ్యూరో :**
గోపాల్ పేట్ మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ జయన్న యాదవ్ కుమారుడు నికిల్ యాదవ్ %ం% లక్ష్మీ సింధు వివాహ రిసెప్షన్ కు అనివార్య కారణాల చేత రాలేకపోవడంతో వారి సొంత ఇంటికి వెళ్లి జిల్లెల ఆదిత్య రెడ్డి నూతన వధూవరులకు బహుమతి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శశికాంత్, కుటుంబ , సభ్యులు పాల్గొన్నారు.

# దావోస్ ఒప్పందాలపై దుష్ప్రచారం

ఒప్పందాలు చేసుకున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దావోస్ అనేది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ కంపెనీలు, వివిధ దేశాల ప్రతినిధులు వచ్చే ఓ సమావేశ కేంద్రం అని తెలిపారు. మూడు రోజుల్లో అందరినీ ఒకే చోట కలిసే అవకాశం ఉందన్నారు.పోర్టులను సక్రమంగా వినియోగించుకోలేకపోతున్నాం: ప్రపంచంలో వచ్చే ఆధునిక ఆలోచనలు, ట్రెండ్స్ తెలుసుకునే అవకాశం ఉంటుందని వెల్లడించారు. మొత్తంగా నెట్? వర్కింగ్ చేసుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఈసారి గ్రీన్ ఎనర్జీ – గ్రీన్ హైడ్రోజన్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అనేది కీలకమైన అంశాలుగా మారాయని పేర్కొన్నారు. ఏపీలో 10 పోర్టులు ఉన్నాయన్న ముఖ్యమంత్రి, వాటిని ఇప్పటి వరకూ మనం సక్రమంగా వినియోగించుకోలేక పోతున్నామన్నారు. మన వద్ద ఉన్న వనరులు, ఉత్పత్తి సరిగ్గా ఇతర ప్రాంతాలకు దేశాలకు ఎగుమతి చేయలేక పోతున్నామని తెలిపారు. కానీ కొన్ని చిన్న దేశాలు కూడా చక్కగా వాటిని వర్గీకరించి పోర్టుల ద్వారా ఎగుమతి చేస్తున్నాయని గుర్తు చేశారు.

**భారత్‌కు స్వర్ణయుగం రాబోతోంది**
ఇప్పుడు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ గ్రీన్ ఎనర్జీని ప్రమోట్ చేస్తోందని, అమరావతితో పాటు రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీకి ఉన్న అవకాశాలు వివరించామన్నారు. సమీప కాలంలో భారత్?కు ప్రపంచ వ్యాప్తంగా స్వర్ణయుగం రాబోతోందని వెల్లడించారు. యువ భారత్ అనేది మనకు ఉన్న అద్భుతమైన అవకాశమని పేర్కొన్నారు. జీడీపీ వృద్ధి రేటులో కూడా సుదీర్ఘ కాలం భారత్ అగ్రస్థానంలో ఉండబోతోందని వ్యాఖ్యానించారు. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ఆమోదయోగ్యమైన వ్యక్తులు ఇండియన్స్ అని తెలిపారు. రామాయపట్నంలో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ బీపీసీఎల్ ఏర్పాటు చేయబోతోందని, దీని ద్వారా 96 వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు.

**విశాఖలో ఐటీ ఒక గేమ్ ఛేంజర్**
అనకాపల్లి దగ్గర 1.35 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్ వస్తోందనన్నారు. 1.87 లక్షల కోట్లతో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతోందని తెలిపారు. గ్రీన్ అమ్మోనియా కూడా కాకినాడ నుంచి ఎగుమతి చేయబోతున్నాఅని పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి వస్తున్నపెట్టుబడులు 10 లక్షల కోట్ల రూపాయలని తెలిపారు. అలాగే ఐటీ సేవల రంగంలోనూ విశాఖలో గూగుల్ ఒక గేమ్ ఛేంజర్?గా మారబోతోందని వెల్లడించారు. టీసీఎస్ కూడా విశాఖలో యూనిట్ ఏర్పాటు చేస్తోందన్నారు. రాష్ట్రంలో భవిష్యత్ అంతా పర్యాటకానిదేనన్నసీఎం, టాటా గ్రూప్ 200 వరకూ గదులు నిర్మించేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు.గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసాన్ని మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. అమరావతిలో పనులు ప్రారంభం కానున్నాయని విద్య, వైద్యం, ఇన్?ఫ్రా రంగాల్లో కీలకంగా మారుతుందని స్పష్టం చేశారు. పోలవరంలో కూడా కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణంతో పనులు ఊపందుకున్నాయన్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పనులు పూర్తి చేసి నీళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం 11,457 కోట్లతో రివైవ్ ప్యాకేజ్ ఇచ్చిందని గుర్తు చేశారు. విధ్వంసం చేసిన వ్యక్తులు ఇంకా గొంతు చించుకుటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమర్?రాజా లాంటి సంస్థలను ఏపీ నుంచి తరిమేశారన్నారు. సాధారణ పౌరుడుకి మెరుగైన జీవన ప్రమాణాలు ఇవ్వడం, తలసరి ఆదాయం పెంచడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

**ప్రపంచానికే టెక్నాలజీని అందజేస్తోంది**
2047 నాటికి 15 శాతం వృద్ధి రేటుతో 58 లక్షల తలసరి ఆదాయం నమోదు చేయించడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. సాంకేతికత పెంచడం, వ్యవసాయం, సేవల రంగం, టూరిజం, ఆక్వా ఇలా అన్ని రంగాల్లో ఏపీ అభివృద్ధి చెందేలా చేయడం తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తమ లక్ష్యాల సాధనలో భాగస్వామి కావాలని బిల్ గేట్స్?ను కోరానన్నారు. బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ద్వారా సహకారం అందించాలని కోరినట్లు తెలిపారు. డీప్ టెక్ , అగ్రి టెక్ లాంటి సాంకేతికతను లక్ష్యాల సాధనకు వినియోగించుకుంటామని అన్నారు.దేశంలో సంస్కరణలు వచ్చి 30 ఏళ్లు అయ్యింది కానీ ఇంకా చాలా వ్యత్యాసాలు ఉన్నాయన్నారు. అందుకే పీ4 విధానం తెచ్చామని పేర్కొన్నారు. పాపులేషన్ మేనేజ్?మెంట్ చేయాల్సి ఉంటుందని దావోస్?లో చెప్పానన్నారు. తొలినాళ్లలో పీసీ అంటే పోలీస్ కానిస్టేబులు అని ఎగతాళి చేశారన్నారు. ఇతర రాష్ట్రాలతో పెట్టుబడుల కోసం పోటీ పడినా, కోపరేటివ్ ఫెడరల్ స్పిరిట్?తోనే ముందుకు వెళ్లాలని అన్నారు. పెట్టుబడుల కోసం రాష్ట్రంలో ఎకోసిస్టం రూపకల్పన చేస్తున్నామని వెల్లడించారు. ఏపీకి ఉన్న పోర్టులు మన బలం అని, త్వరలో అంతా వారి వారి ఉత్పత్తులు ఇతర దేశాలకు ఎగుమతి చేయాలంటే పొరుగు రాష్ట్రాలు మనపైనే ఆధారపడాల్సి ఉంటుందన్నారు.హైదరాబాద్ ఒక్క తెలంగాణది మాత్రమే కాదని, తెలుగు ప్రజలదని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. దాని అభివృద్ధిని చూసి తాను గర్వపడతానన్నారు. సృష్టించిన సంపదను ఎవరూ ధ్వంసం చేయాలని అనుకోరని, కొందరు వికృతంగా ఆలోచించి అలాంటి పనులు చేస్తారని మండిపడ్డారు. తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందితే అది దేశాభివృద్ధికే చెందుతుందని వెల్లడించారు. షిప్ బిల్డింగ్ కోసం ఏపీలో చాలా అవకాశాలు ఉన్నాయని, కొన్ని ప్రోత్సాహకాలు ఇస్తే చాలా పరిశ్రమలు ఏపీకి వస్తాయని స్పష్టం చేశారు. కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం జిందాల్?తో చర్చించానన్నారు. విజయ సాయి రెడ్డి రాజీనామా వారి అంతర్గత వ్యవహారమని తెలిపారు. వైఎస్సార్సీపీ నాయకత్వం పై విశ్వాసం లేక పోతే పార్టీని కొందరు వీడి వెళ్లిపోతారని పేర్కొన్నారు.


T MEDIA

## ఆహ్వానం

ఖమ్మం మామిళ్ల గూడెం లోని టి మీడియా కార్యాలయంలో ఆదివారం ఉదయం 9 గంటల గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జండా ఆవిష్కరణ కలదు. హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాము.

అందరూ ఆహ్వానితులే...

ఇట్లు

టీ–మీడియా కుటుంబం